



## పెద్ది నుంచి గౌర్నాయుడు లుక్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో, గ్రామీణ క్రీడల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని.. వెంకట సతీష్ కిలారు నిర్మించగా, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. కాగా ఈ మూవీలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నారు. విజువల్ పరంగా సినిమాకి ప్రత్యేకంగా నిలిచేలా ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సంగీతానికి ఎ.ఆర్. రెహమాన్ అందిస్తున్నారు. ఇక రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ లుక్స్‌తో సినిమాపై అంచనాలు కూడా భాగా పెరిగి పోయ్యాయి. అయితే తాజాగా చిత్రబృదం నేడు సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా, ఈ మూవీలో ఆయన పాత్రకు సంబంధించిన పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌ను 'పెద్ది' చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా విడుదలైన శివరాజ్ కుమార్ ఫస్ట్ లుక్ సినిమాలోని అతని పాత్ర ఎంత బలమైనదో చూపించింది. మందపాటి హ్యాండిల్ బార్ మీసం, గంభీరమైన చూపుతో.. శివరాజ్ కుమార్ లుక్ అదిరిపోయింది. కాగా ఈ మూవీలో ఆయన 'గౌర్నాయుడు' పాత్రలో కనిపించనున్నారు.

## లెనిన్ మూవీ నుంచి శ్రీలీల ఔట్

అక్కినేని అఖిల్ నటిస్తున్న చిత్రం 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న సినిమాను, అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై ఈ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్ర షూటింగ్ కూడా జరుగుతోంది. పలు పోస్టర్లను కూడా విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రంలో తొలుత టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీ లీలా ఎంపికైంది. తర్వాత ఏమైందో ఏమో కానీ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పకుంది. శ్రీలీలను లెనిన్ చిత్రం నుంచి తప్పించిన తర్వాత మేకర్స్ షూటింగ్ పనులను మరింతగా వేగవంతం చేశారు. అయితే శ్రీలీలాతో ఇప్పటికే తీసిన ఓ 2 వారాల సీన్లను ఇప్పుడు భాగ్యశ్రీ తో రీషూట్ చేయబోతున్నారని తెలుస్తోంది. శ్రీ లీలా తో తీసిన సీన్స్ అన్నింటిని మళ్లీ చిత్రీకరించ బోతున్నారు. దీంతో టీమ్‌కు మరింత పని భారం పడనుందని అంటున్నారు. కాగా భాగ్యశ్రీ జూలై 16 నుండి షూటింగ్ సెట్స్‌లో జాయిన్ అవుతున్నట్టు-.. సమాచారం. ఇక ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్‌గా థమన్ పనిచేస్తుండగా. మాస్ అప్పీల్, స్టైలిష్ కథనంతో అఖిల్ ఈసారి కచ్చితంగా హిట్ కొడతాడా? అన్నది ఆసక్తికరమైన అంశంగా మారింది.






## తెలుగులో మై బేబీ మూవీ

తమిళ్‌లో ఇటీవల విడుదలై సూపర్ హిట్ అయిన 'డీఎన్ఏ' మూవీ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. నెల్సన్ వెంకటేసన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ఇటీవలే విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. హాస్పిటల్స్‌లో పిల్లల్ని మాయం చెయ్యడం, వారిని వేరే చోట అమ్మేయడం వంటి వార్తలు చూస్తుంటాం. ఇలాంటి వార్తలు ఇప్పుడు కాదు కొన్ని సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. ఈ సినిమా మరొక్కసారి గా మనం సొసైటీలో ఎంత జాగ్రత్తగా ఉండాలో తెలియచేసింది. అధర్వ మురళి, నిమిషా సజయన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్, భావోద్వేగ డ్రామాతో కూడిన గ్రిప్పింగ్ కథాంశంతో ఆకట్టు-కుంది. అయితే తమిళంలో విజయం సాధించిన మూవీ ఇప్పుడు తెలుగులో మై బేబీ పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేమిస్తే, జర్నీ, షాపింగ్‌మాల్, పిజ్జా వంటి అనువాద హిట్స్‌ని తెలుగు ప్రేక్షకులకు అందించిన నిర్మాత సురేశ్ కొండేటి, ఇప్పుడు 'మై బేబీ' సినిమాను ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై రిలీజ్ చేస్తున్నారు. రీసెంట్ గా తెలుగు సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా జూలై 18, థియేటర్లలో విడుదల కానుంది. ఇక భావోద్వే గాలతో పాటు- థ్రిల్ కలగలిపిన స్క్రీన్‌ప్లే ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని మేకర్స్ చెబుతున్నారు.

## ఏఐ ఆధారంగా భగవద్గీత



### ఐదు నిముషాల నిడివిలో పూర్తి

ప్రస్తుతం భారత సినిమా ఇండస్ట్రీ పురాణాలు, ఇతిహాసాల ఆధారిత సినిమాలపై మక్కువ చూపుతున్నారు. వందల ఏళ్ల నాటి గ్రంథాల కథలు, శ్లోకాల గాథలు నేటి టెక్నాలజీతో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే 'అది పురుష్', 'శాకుంతలం', 'హనుమాన్' లాంటి సినిమాలు రాగా.. తాజాగా బాలీవుడ్ నుండి 'రామాయణ' కూడా రెండు బాగాలుగా రాబోతుంది. ఇప్పటికే హోంబలే ఫిల్మ్స్ పురాణాల ఆధారంగా ఏడు సినిమాలు నిర్మించనున్నట్లు- అధికారికంగా ప్రకటించగా, ఈ నేపథ్యంలో దర్శకుడు రామ్ మాధ్వాని తాజాగా మరో సర్ప్రైజ్‌ను పంచుకున్నారు. ఏఐని ఉపయోగించి భగవద్గీతపై షార్ట్ ఫిల్మ్ రూపొందించినట్లు- చెప్పారు. రెండేళ్లు కష్టపడి దీన్ని అభివృద్ధి చేసినట్లు రామ్ మాధ్వానీ తెలిపారు. ఈ షార్ట్ ఫిల్మ్ కేవలం ఐదు నిమిషాల నిడివి ఉన్నప్పటికీ, అందులో గీతలోని 18 అధ్యాయాల సారాంశం చేయించినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రైవేట్ ప్రివ్యూలలో ఈ చిత్రాన్ని ప్రదర్శించాగా.. 'వర్చువల్ రియాలిటీ ద్వారా మనం కథలోని పవిత్రతను పునరుద్ధరించవచ్చు. శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న ఇతిహాసాల కంటే గొప్ప కథలు మరేం ఉండవు' అని రామ్ మాధ్వానీ చెప్పారు. తన లక్ష్యం కేవలం పౌరాణిక కథను చూపడం మాత్రమే కాదని, ప్రేక్షకులను ఆధ్యాత్మిక అనుభూతికి దగ్గర చేయడం అని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రయత్నాలు కేవలం కథగా మాత్రమే కాదు, మన సంస్కృతి, తత్వాన్ని ఆధునిక ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి.


**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com